31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

గురువారం 7 మే 2026 పేజీలు : 8

### కొనుగోలు చేసిన వరి దాన్యం

## వెంటనే మిల్లులకు తరలించాలి


**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (06):** కొనుగోలు చేసిన వరి దాన్యం ను వెంటనే మిల్లులకు తరలించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లాలోని ఇబ్రహీం పట్నం మండల కేంద్రం మండల పరిది. లోని గోదూరు, తిమ్మాపూర్ తాండ గ్రా మాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ అకస్మిక తనిఖీ చేసి పరిశీ లించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం -2లో








## పెద్దపల్లి లాడ్జి అడ్డాగా

# కరీంనగర్ ఆపరేషన్

**వామ్మో వణుకు బెనుకు లేని దొంగలు పోలీసులకు పెను సవాల్ విసిరిన ఘటన**

-కట్టా నరేంద్రాచారి
సీనియర్ జర్నలిస్ట్

వణుకు బెనుకు అంటూ లేకుండా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పి యం. జె జువెల్లరీ షాప్ లో బంగారం చోరీ కి పాల్పడిన దొంగల ముఠా పెద్దపల్లి అడ్డగా రెక్కీ నిర్వహించింది. అయితే ఆశ్చర్యంగా ఈ ముఠా సభ్యులు పెద్దపల్లి అడ్డాగా పోలీసులు గుర్తించారు . ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.రైలు మార్గం నుండి పెద్దపల్లికి చేరుకున్న దొంగల ముఠా రెండు నెలల కాలంలో మూడుసార్లు బస్టాండ్ ఎదురుగా ఉన్న పరమేశ్వర లాడ్జిలో మకాం వేశారు .ఈ మేరకు లాడ్జి నుండి సమాచారం అందుకున్న టాస్కోర్స్ పోలీసు బృందం లాడ్జిలోని కంప్యూటర్ హార్డ్ డిస్క్ ను స్వాధీనం చేసుకుని వెళ్లారు .మహారాష్ట్రకు చెందిన ఇంటి నిర్మాణం మేస్త్రీలుగా పేర్కొంటూ లాడ్జిలో 2,5 ,గదుల్లో మకాం ఉన్నారు మూడుసార్లు వచ్చి వెళ్లారని పోలీసుల నిర్ధారించారు .ఈ






మేరకు సీసీ కెమెరాలు పరిశీలించగా కరీంనగర్లో బంగారం చోరీకి పాల్పడా పాల్పడిన ముఠా సభ్యులుగా ఒకటే ముఠా గా నిర్ధారించుకున్నారు -2లో

### నిరుద్యోగ యువతకు

## ఉపాధి అవకాశాల దిశగా మెగా జాబ్ మేళా





పెద్దపల్లి, మే-06: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల దిశగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ నాలెడ్జ్ సెంటర్లు ఉండగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా పెద్దపల్లిలో టాస్క్ (టాస్క) రీజినల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2లో

### కేంద్ర ప్రభుత్వం తీరుతోనే

## ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం

**-నిబంధనలు సడలించి కొనుగోలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**-తడిసిన వరి ధాన్యం, మక్కజొన్నలను పరిశీలించిన మంత్రి అడ్లూరి**



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 6** : ధాన్యం కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధనలు కొనుగోలులో ఆలస్యం జరిగిందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం రాత్రి జగిత్యాల జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ బుధవారం పరిశీలించారు. ధర్మపురి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యం, మక్కజొన్నలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ విధానాన్ని తీసుకువచ్చింది అని అన్ లైన్ లో ట్రక్ షీట్ తో పాటు ధాన్యం తరలిస్తున్న వాహనాలకు జిపిఆర్ఎస్ వంటి సాంకేతిక సమస్యలతో కొనుగోలు 15 రోజులు ఆలస్యంగా ప్రారంభమైనట్లు మంత్రి వివరించారు. కేంద్రం తీసుకొచ్చిన 2లో

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 06:** కోరుట్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరిశీలించారు మొక్కజొన్న కొనుగోలు విషయంలో గత నాలుగు వారాలుగా తీవ్ర జాప్యం జరుగుతుండటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు కొనుగోలు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని మార్క్‌ఫెడ్ డీఎంకు ఫోన్ చేసి ఆదేశించారు రైతుల గోస వినండి పెట్టుబడి సాయం ఇవ్వలేరు సకాలంలో యూరియా ఇవ్వలేరు రైతు అప్పులు చేసి పంట పండిస్తే దాన్ని కొనకపోతే ఎలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మీడియా మేనేజ్‌మెంట్ వదిలి గ్రౌండ్‌లోకి వచ్చి రైతుల సమస్యలు తెలుసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మార్కెట్ యార్డ్‌లో నిల్వ ఉన్న మొక్కజొన్న తడిసిపోతుందనే ఆందోళన వ్యక్తం చేసిన రైతులు వెంటనే కొనుగోలు ప్రారంభించకపోతే భారీ నష్టాలు వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు కొనుగోలు కేంద్రాల్లో సరిపడా సిబ్బంది లేకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు ప్రతి రైతు ధాన్యాన్ని పారదర్శకంగా ఆలస్యం లేకుండా కొనుగోలు చేయాలని సూచించారు ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరిస్తానని రైతులకు భరోసా ఇచ్చారు రైతుల సమస్యలపై పోరాటం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు

## కేంద్ర ప్రభుత్వం తీరుతోనే ...

**మొదటి పేజీ తరువాయి...**నిబంధనలతో రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో నిబంధనలను సడలించిన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పాత పద్ధతిలో ధాన్యం కొనుగోలుకు ఆదేశాలు జారీ చేయడంతో కొనుగోలు ప్రారంభమైనట్లు మంత్రి వివరించారు. వారం పది రోజుల్లో మార్కెట్ యార్డుల్లో ఉన్న ధాన్యంతో పాటు మక్కజొన్న కొనుగోలు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రైతులు ఎవరు ఆందోళన పడవద్దు ధర్నాలు రాస్తారోకోలకు దిగవద్దని రైతులు పండించిన పంటను చివరి గింజ కొనుగోలు చేసే బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి తెలిపారు. అధికారులు సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని మంత్రి సందర్భంగా సూచించారు. రైతులకు కొనుగోలు విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్న సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని మంత్రి సూచించారు. రైతులకు ఉన్న సమస్యలు తన దృష్టికి తీసుకెళ్తే పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, చిలుముల లక్ష్మణ్, వేముల రాజు, సొల్ల నరేష్, చీపురుశెట్టి రాజేష్ పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన వరి దాన్యం

**మొదటి పేజీ తరువాయి...**లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియ ల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్య లు తీసుకోవాలని సంబంధిత అధికారు లకు తెలిపారు. రాష్ట్రంలో, జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొను గోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచు లు, టార్ఫలిన్ లు అందుబాటులో ఉంచు కోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్ఫాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున ఉరుములు మెరుపులతో కూడుకున్న వర్షాలు కురిస్తే రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని అన్నారు.మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, మండల తహసిల్దార్ వరప్రసాద్, సంబంధిత శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి లాడ్జి అడ్డాగా..కరీంనగర్ ఆపరేషన్

**మొదటి పేజీ తరువాయి...** మహా రాష్ట్ర ప్రాంతం నుండి రైలులో వచ్చి పెద్దపల్లిలో దిగిన ముఠా కరీంనగర్ పలుమార్లు వెళ్లి షాపులో రిక్కీ నిర్వహించారని సమాచారం .ఘటనకు పాల్పడిన జ్యువెలరీ షాపు సమీపంలో పోలీస్ స్టేషన్ లేనందున పీఎంజి జ్యువెలర్స్ షాప్ ను ఎంపిక చేసుకొని దాడికి పాల్పడినట్లు అయితే దొంగలు చాలా నిర్భయంగా దర్జాగా ముగించారు ఎలాంటి మాస్కులు కళ్లద్దాలు క్యాప్ లాంటి చిన్నచిన్న చాటూ మార్గం చర్యలు తీసుకోకుండానే బరితెగింపు దొంగత నానికి పాల్పడడమే అందరికీ ఆశ్చర్యం కలిగిస్తుంది .సుమారు మూడు కోట్ల విలువైన బంగారాన్ని ఎత్తుకెళ్లిన ముఠా సభ్యులు ధర్మపురి శివారులో వాహనా లను వదిలి వెళ్లారని సంబంధిత వాహ నాలను పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు .కరీంనగర్ .అదిలాబాద్ జిల్లాల పోలీస్ ప్రత్యేక బృందాలు మహారాష్ట్ర ,ఝార్ఖండ్ ప్రాంతాలకు దర్యాప్తు కోసం వెళ్లాయి .కరీంనగర్ చోరీ సంఘటనకు సంబంధించిన ఆనావాళ్లు పోలీసులకు చిక్కాయి .వేలిముద్రలతో సహా ఫోటోలు ,ఆధార్ కార్డు ,వాహనాల నెంబరు అన్ని చిక్కినప్పటికీ వారికి సంబంధించిన పూర్తి ఆధారాలను శోధించడానికి ప్రత్యేక బృందాలు వెళ్లాయి .ఒకటి రెండు రోజుల్లో వారిని పట్టుకుంటారని ప్రచారం జరుగుతుంది .అయితే దొంగల ముఠా పెద్దపల్లిలో మూడుసార్లు మకాం వేసి ఒక్కోసారి మూడు రోజులపాటు అంటే దాదాపు పది రోజుల కాలం పెద్ద పెల్లి లో ఉన్నారంటే వారి మొండితనాన్ని చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు .అలాగే జ్యువెలరీ షాప్ లో దొంగతనం చేసిన సమయంలో కూడా షార్ట్ వెపన్స్ తో సినిమా మాదిరిగా కాళ్లపై కాల్పులు జరుపుతూ దర్జాగా బంగారం ఎత్తుకెళ్లిన తీరు ...సంచలనం.ఆ తర్వాత వారు పెద్ద పెల్లిలో పది రోజులపాటు మూడుసార్లు లాడ్జిలో గడిపిన తీరు చూస్తుంటే ప్రొఫెషనల్ చోరీలుగా భావిస్తున్నారు .బస్టాండ్ ముందు ఉన్న లాడ్జి లో ఉంటూ ఆ పక్కనే ఉన్న హోటలు ,బ్రాందీ షాపులు ఇతర అన్ని సౌకర్యాలు కలిగి ఉండడం ద్వారా తిరిగి వారు బయట కనిపించే అవకాశం కూడా లేదు .ఇలా తమ ప్రయత్నాలను సక్సెస్ఫుల్గా పూర్తి చేసుకొని వెళ్లారు .పెద్ద పెల్లిలో దొంగలు షెల్టర్ తీసుకొని కరీంనగర్లో ఆపరేషన్ ముగించడం పెను సంచలనంగా మారింది.సవాల్ గా నిలిచింది.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల దిశగా మెగా జాబ్ మేళా

**మొదటి పేజీ తరువాయి...** గత రెండు సంవత్సరాల్లో టాస్క్ ద్వారా శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందగా, 261 మంది ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీల్లో ఉపాధి పొందినట్లు పేర్కొన్నారు.నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని, మంత్రి, ఎమ్మెల్యేల పట్ల గౌరవం ఉన్నప్పటికీ యువతకు తగిన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు రావని స్పష్టం చేశారు. ఇంజినీరింగ్, ఎంసీఏ, ఎంఏ మ్యాథ్స్, ఎంఏ ఫిజిక్స్ వంటి విద్యార్హతలు ఉన్నా పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు సాధ్యం కాదని యువత గుర్తుంచుకోవాలని సూచించారు.ఈ రోజు నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 77 కంపెనీలు పాల్గొని 4 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడానికి ముందుకు వచ్చాయని, అయితే 1500 మంది మాత్రమే షార్ట్‌లిస్ట్ అయ్యారని తెలిపారు. గోల్డ్ మెడలిస్ట్‌లు అయినా సరే సాఫ్ట్ స్కిల్స్, ప్రెజెంటేషన్ స్కిల్స్ లేకపోతే పరిశ్రమలకు పనికిరావని పేర్కొన్నారు. యువతకు తగిన నైపుణ్యాలు కల్పించేందుకు స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీ సెంటర్లు, టాస్క్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు పేర్కొంటూ, ప్రైవేట్ రంగంలో కూడా ఉపాధి అవకాశాలు పెంచేందుకు భారీ పెట్టుబడులను తీసుకువస్తున్నామని తెలిపారు. నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలనుకునే పెద్దపల్లి యువతకు స్కిల్ యూనివర్సిటీలో అవకాశాలు కల్పించి ఉపాధి కల్పించడం తన బాధ్యత అని మంత్రి హామీ ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (ఐజుజు) దేశంలోనే ప్రత్యేకమైన వేదికగా ఉందని, ఇందులో నమోదు చేసుకుంటే అభ్యర్థుల నైపుణ్యాలను విశ్లేషించి తగిన పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ వేదికలో నమోదు కావాలని సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్ పరీక్షలను సక్రమంగా నిర్వహించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. యువత నూతన సాంకేతికతలను ఆచరించి తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచిస్తూ, యువత సంక్షేమం కోసం ప్రతి నిమిషం పనిచేసే ప్రభుత్వం ఇదేనని పేర్కొన్నారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పడిన తర్వాత నిరుద్యోగ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని బీఆర్ఎస్ హామీ ఇచ్చినా అమలు కాలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు ఒక లక్ష ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం సాంకేతిక రంగంలో వేగంగా మార్పులు జరుగుతున్నాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి కొత్త అవకాశాలు వస్తున్నాయని పేర్కొన్నారు. విద్య, పరిశ్రమల అవసరాలు, ఉద్యోగ నైపుణ్యాల మధ్య సరిపోలిక సాధించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, టాస్క్ (గాూాఖ) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో ఉన్నత ప్రమాణాలు పాటిస్తున్నామని, ప్రతి విద్యార్థి, నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న టాస్క్, ఏటీసీ వంటి వనరులను సద్వినియోగం చేసుకుని మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలను సాధించాలన్నారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ, రెండు సంవత్సరాల క్రితం పెద్దపల్లిలో టాస్క్ (గాూాఖ) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టాస్క్ ద్వారా శిక్షణ పొందిన 261 మంది యువత ప్రస్తుతం ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీల్లో అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందారని చెప్పారు. అలాగే పెద్దపల్లిలో వీ-హబ్ ( వి-హబ్) ను కూడా ఏర్పాటు చేసి, స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళాను పరిశ్రమల శాఖ, టాస్క్ సహాకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. 77 కంపెనీల వరకు మెగా జాబ్ మేళాలో రిజిస్టర్ కావడం జరిగిందని, ఐటీ, బిపిఓ, మార్కెటింగ్, ఉత్పత్తి రంగం వంటి వివిధ రంగాలలోని కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్నారని కలెక్టర్ తెలిపారు.నేడు జరిగిన జాబ్ మేళా కార్యక్రమంలో 1200 మంది విద్యార్థులు షార్ట్ లిస్ట్ కావడం జరిగిందని, 647 మళ్లీ యువతకు అపాయింట్మెంట్ ఆర్డర్లు సిద్ధం చేశామని అన్నారు. అగ్ని వీర్, పోలీస్ ఉద్యోగుల ఎంపికలో ఆసక్తిగల నిరుద్యోగ యువతకు పెద్దపల్లి జిల్లాలో ప్రత్యేకంగా అవసరమైన శిక్షణ కార్యక్రమాలను అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మెగా జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించడంలో సహకరించిన డీఈఈటి, టాస్క్, ఐటీ శాఖ అధికారులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని, కొంతమంది ఆత్మహత్యలకు కూడా పాల్పడిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయడంతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు.యువత సంక్షేమంతోనే "తెలంగాణ రైజింగ్" సాధ్యమవుతుందని, యువతకు మంచి భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినా అమలు కాలేదని, బీఆర్ఎస్ కూడా అనేక హామీలు ఇచ్చినా అమలు చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అనేక కంపెనీలను తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు.రామగుండం ప్రాంతంలో సుమారు 30 వేల మంది గ్రాడ్యుయేట్లు ఉన్నారని, అక్కడ కూడా మెగా జాబ్ మేళాను నిర్వహించాలని మంత్రి గారిని కోరారు. సింగరేణి, ఎన్‌టీపీసీ వంటి సంస్థలు, ప్రభుత్వం కలిసి రామగుండంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు వారం కార్యక్రమం



ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతు వారం కార్యక్రమాల పరంపరలో భాగంగా,మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం ,మల్లపూర్, మెట్ పల్లి మండలంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బుధవారం మెట్‌పల్లి విద్యుత్ శాఖ డి.ఈ మధుసూదన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గురువారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మెట్‌పల్లి మండలశీ లోనీ వెల్లుల రైతు వేదిక ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరగనుందని సౌర శక్తి వినియోగం, పిఎం – కుసుమ్ అంశాల పై రైతులకు సమగ్ర అవగాహన కల్పించనున్నారని ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్ వినియోగాన్ని తగ్గిస్తూ, సౌర శక్తిని వ్యవసాయంలో వినియోగించడం ద్వారా ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని అధికారులు వివరించనున్నారు. అలాగే రైతులు సౌర పంపులు, సౌర విద్యుత్ పథకాలపై ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రయోజనాల గురించి కూడా తెలియజేయనున్నారు.ఈ కార్యక్రమానికి మెట్‌పల్లి మరియు మల్లాపూర్ మండల గ్రామాల రైతులు, రైతు ఉత్పత్తి సంస్థలు (యఫ్ పి ఓ యస్), సహకార సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం ద్వారా రైతులు ఆధునిక సాంకేతికతలను అర్థం చేసుకొని, తమ వ్యవసాయంలో ఉపయోగించుకోవడం ద్వారా ఆదాయం పెంపొందించుకో వచ్చని డిఈ మదుసుదన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోళ్ల పట్ల నిర్లక్ష్యం వీడాలి

### -మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 6:** రైతులు పండించిన ధాన్యం కొనుగోళ్ల పట్ల నిర్లక్ష్యం వీడి కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామంలోని ఐకెపి వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఆమె రైతులతో కలిసి సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ పంట చేతికొచ్చి 20 రోజులై అనంతారం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే 15 రోజుల క్రితం ప్రారంభించిన కూడా ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనుగోలు చేయలేదన్నారు. రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఎన్నికల సమయంలో రైతు డిక్లరేషన్ పేరిట పెద్దపెద్ద మోసపూరిత మాటలు చెప్పి ఇప్పుడు కనీసం రైతు పండించిన పంట కొనుగోలు చేయలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే కొనుగోలు ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అయిల్నేని ఆనంద్ రావు, మోహన్, శ్రీపాల్, జలంధర్, రాజమల్లు, మల్లేశం, గంగాధర్, తిరుపతి, సత్తన్న, భాగ్య, మల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 'రైతు వారం'



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 6:** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. రైతులకు వ్యవసాయం మార్కెటింగ్ శాఖ తరుపున అందచేస్తున్న చేస్తున్న కార్యక్రమంలో రైతు బంధు, రైతు భీమా మరియు కొనుగోలు కేంద్రాలకు పరికరాల పంపిణీ గురించి క్లుప్తముగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలా వెంకట్ రెడ్డి వివరించారు, రైతులను శాలువాలతో సన్మానించి,ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు సంవత్సరాల మూడు నెలలు కావస్తున్న సందర్భంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి నీరటి సురేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రాగుల గణేష్, దామెర శ్రీనివాస్, బూస రాజేశ్వర్, గుమ్మల రమేష్ రైతులు పాల్గొన్నారు.

## వెల్మ కార్పొరేషన్ చైర్మన్ నర్సింగరావుకు సన్మానం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 6:** తెలంగాణ రాష్ట్ర వెలమ సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్‌గా నియామకమైన కోరు ట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావును బుధవారం ఇబ్రహీం పట్నం సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కాశిరెడ్డి బస్వర్ రెడ్డి నర్సింగరావును కలిసి శాలువా పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు



**చురకలు విలేకరి, బీర్పూర్, మే 6:** అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని బీర్పూర్ తహసీల్దార్ సుజాత అన్నారు. బుధవారం తహసీల్దార్ మాట్లాడుతూ బీర్ పూర్ మండలంలోని గోదావరి తీర ప్రాంతమైన కమ్మునూర్, రేఖులపెల్లి, రంగాసార్, చిన్నకొల్వాయి ప్రాంతాల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక కొందరు ట్రాక్టర్ యజమానులు అధిక ధరలకు అమ్మడం తో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక దొరకక పోవడంతో జిల్లా అధికారుల అదేశాల మేరకు చిన్న కొల్వాయి తదితర ప్రాంతాల్లో రాత్రి వేల్లో వాహ నాలు వెళ్లకుండ కందకం తవ్వించి గ్రామ జిపి వోలు ప్రతి రోజు అక్రమ ఇసుక తరలించకుండా ఆదేశించినట్లు తహసీల్దార్ సుజాత తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనింగ్ ఎడి జైసింగ్, గిర్దావర్ రాహుల్, జిపివో సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా

# కొనుగోలు వేగవంతం చేయాలి



**చురకలు విలేకరి, సారంగాపూర్, మే 6 :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. లత అన్నారు. బుధవారం సారంగాపూర్ మండలంలోని ధర్మనాయక్ తండా, కోనాపూర్ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ మేరకు సెంటర్లలో రైతులతో కలిసి మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు వేగవంతం చేయాలని సంబధిత అధికారులు సమన్వయం చేసుకొ ని కొనుగోలులో ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హామీలీలా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని దానికి రైతులు సహకరించాలన్నారు. మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని వెంటవెంటనే తూకం వేసి మిల్లులకు తరలించే విధంగా అధికారులు సెంటర్ల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ బ్యాంకు ద్వారా

# ఖాతాదారులకు మరిన్ని సేవలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (6):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ద్వారా ఖాతాదారులకు మరిన్ని సేవలు అందించేందుకు సంస్థ అంచలంచలుగా విస్తరించి గోదావరి తీర ప్రాంతాల్లో 44 బ్రాంచ్ లను ఏర్పాటు చేసి సేవలు అందిస్తుందని బ్యాంకు డీజీఎం బిజియకుమార్ సాహు అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో ఎస్ బి ఐ బ్యాంకు నూతన బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిఎం సాహో మాట్లాడుతూ దీర్ఘకాలిక రుణాలు, మహిళలకు రుణాలు, బంగారు ఆభరణాల పైన రుణాలు, ఇంటి నిర్మాణం కోసం రుణాలు, ఉన్నత చదువుల నిమిత్తం విద్యార్థుల కోసం రుణాలు, అనేక సేవలను బ్యాంకు ద్వారా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం గోపి, ఏజెన్ రవీందర్ కుమార్ సింగ్, సీఎం క్రెడిట్ కంచి పురుషోత్తమ్ రావు, సీఎం కాంప్లెక్స్ శివ సతీష్ సీఎం సేల్స్ వెంకటేశ్వర్లు, బ్రాంచ్ మేనేజర్ భోగా కిరణ్ కుమార్, బ్యాంకు క్యాషియర్ రాజేశం,మాజీ సర్పంచ్ నేమురి లత,నాయకులు నేమురి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల పోషణ విస్మరిస్తే జైలుకే..!



**చురకలు విలేకరి, మెట్ పల్లి మే 6:** వృద్ధ తల్లి దండ్రులను విస్మరించే పిల్లలు శిక్షార్హులేనని, వారికి జైలు శిక్ష విధించే వీలు చట్టంలో ఉందని మెట్ పల్లి ఆర్డీవో జి. నర్సింహా రావు అన్నారు. బుధవారం మెట్ పల్లి డివిజన్ ఆర్డీవో ఛాంబర్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్డీవో నర్సింహా రావును జిల్లా, డివిజన్ ప్రతి నిధులు మర్యాద పూర్వకముగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు.జిల్లా శాఖ ముద్రించిన వృద్ధుల సంరక్షణ పుస్తకాలను ఆర్డీవో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడు తూ వృద్ధ తల్లిదండ్రులను పోషించకుండా వేధింపులకు, నిరాధరణకు గురిచేస్తే 6మాసాల జైలు శిక్ష తో పాటు, తల్లి దండ్రుల నుంచి తీసుకున్న ఆస్తులను తిరిగి ఆ తల్లి దండ్రుల పేరిట పట్టా మార్పిడి చేయించడం జరుగుతుందని హెచ్చరించారు.. జిల్లాలో రెవిన్యూ ఉద్యోగుల గౌరవ అధ్యక్షులుగా, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులుగా ఉద్యోగులకు, పెన్షనర్లకు, వయోధికులకు సేవలందిస్తున్న జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను వారి ప్రతినిధులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రిటైర్డ్ తహసీల్దార్ పి. హన్మంత్ రెడ్డి., సీనియర్ సిటిజెన్స్ మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, కార్యదర్శి సౌదాల కమలాకర్, ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, ఎం. డి. యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# లాడ్జ్ యజమానులు నిబంధనలు పాటించాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 6 :** ధర్మపురి పట్టణ పరిధిలోని లాడ్జ్ యజమానులు పోలీసులు, ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలపాటి రాంనర్సింహా రెడ్డి ధర్మపురి ప్రైవేటు లాడ్జ్ యజమానులను హెచ్చరించారు. బుధవారం ధర్మపురి పోలీస్ స్టేషన్ లో లాడ్జ్ యజమానుల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నర్సింహారెడ్డి మాట్లాడుతూ పట్టణ భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా లాడ్జ్ యజమానులు తప్పనిసరిగా నిబంధనలు అనుసరించాలన్నారు. లాడ్జిలో గదులు కేటాయించే ముందు ప్రతి అతిథి నుండి ఆధార్ కార్డు లేదా ఇతర చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా సేకరించి, వాటి వివరాలను రికార్డు చేయాలని ఆదేశించారు. లాడ్జ్ ప్రాంగణమంతటా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, అవి నిరంతరం సక్రమంగా పనిచేసే విధంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ మార్గదర్శకాలను పాటించని యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులకు గదులు కేటాయించడం వలన నేరాలకు అవకాశం ఏర్పడే ప్రమాదం ఉందని, లాడ్జ్ యజమానులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న లాడ్జ్ యజమానులు పోలీసు శాఖ సూచనలను కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఐ గురక మహేశ్ ,పోలీసు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండ సురేఖ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 6:** హిందువుల ఆరాధ్యదైవమైన శ్రీరామునిపై మంత్రి కొండ సురేఖ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసిఎస్ రాజు అన్నారు. బుధవారం ఆయన మాటాడుతూ ఇటీవలే ఓ సమావేశంలో మంత్రి కొండ సురేఖ హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా బిజెపి వాళ్లు మీటింగ్లు పెట్టి శ్రీరామ్ అనడం, జైశ్రీరామ్ అంటే పైసలు పడుతాయా అని అనడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. మంత్రి కొండ సురేఖ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో 22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి, నాయకులు అక్కినపల్లి కాశీనాథం, సింగం గంగాధర్, చిట్ల గంగాధర్, వేముల పోచమల్లు, బాశెట్టి దుబ్బ రాజం, వేముల దేవరాజం, నరేందుల శ్రీనివాస్, సిరిపురం గంగారాం, దొనకంటి రాజేశ్వరరావు, కొత్తకొండ బాలన్న, ఎడమల వెంకట్ రెడ్డి, కె ఆర్ కృష్ణ, సర్పంచ్ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## చందోలి పిఏసిఎస్ చైర్మన్ మాధవరావు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, మే 6 :** చందోలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్గా గందె వెంకట మాధవ రావు, పాలకవర్గ సభ్యులు ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందోలి పీఏసీఎస్ నుండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తూ రైతులకు సకాలంలో ఋణాలు అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. రైతులకు సేవ చేయడం ఎంతో అదృష్టమని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి సంక్షేమమే విధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తూ సొసైటీని మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు, సీఈవో హాఫీజ్,రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన మొక్కజొన్న రైతులు

### -వెంటనే కొనుగోళ్ళు చేపట్టాలని డిమాండ్



చురకలు విలేకరి, జగిత్యాల, మే 6 : జగిత్యాల బీట్ లో మొక్కజొన్న కొనుగోలు సాగడం లేదని బుధవారం అన్నదాతలు రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. రైతుల ఆందోళనతో జగిత్యాల పట్టణంలోని బీట్ చౌరస్తా నిజామాబాద్ – జగిత్యాల రహదారి పై రాకపోకలు నిలిచిపోయాయి. గత 20 రోజుల క్రితం మొక్కజొన్న పంటను విక్రయించేందుకు జగిత్యాల బీట్ కు తరలించిన ఇంకా కొనుగోళ్లు చేయటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాల వర్షం వస్తే తమ పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి మొక్కజొన్న కొనుగోలు ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేశారు. కాగా రైతుల ఆందోళనతో రహదారి స్తంభించిన విషయాన్ని తెలుసుకున్న జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులను సముదాయించగా నిరసనను విరమించారు.

## కోరుట్ల మున్సిపల్ కార్మికులకు ప్యాకెట్లు, బట్టల పంపిణీ



**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 06:** కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధ వారం మున్సిపల్ కార్మికులకు పాకెట్లు ఎండ దెబ్బ నుంచి రక్షణ కోసం నెత్తికి పెట్టుకునే బట్టలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పారిశుద్ధ్య కార్మికులు వాటర్ సప్లై ఎలక్ట్రికల్ విభాగాల సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కమిషనర్ సూచించారు అలాగే ఎండలో పనిచేసే కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తరచుగా నీరు తాగడం ాెూ వినియోగించడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ మున్సిపాలిటీ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

### పదిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన

## విద్యార్థులకు సన్మానం



**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 06 :** కోరుట్ల మండలంలోని యూసుఫ్నగర్ గ్రామంలో బుధవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామంలోని బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనం అల్పాహారం రాగిజావా వంటి సౌకర్యాలతో పాటు పాఠశాలల్లో ఉన్న వసతుల గురించి గ్రామ ప్రజలకు వివరించారు అనంతరం యూసుఫ్నగర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లి రాణి రాజు ఉపసర్పంచ్ రమేష్ మాజీ సర్పంచ్ తుకారాం గౌడ్ పంచాయతీ కార్యదర్శి పృథ్వి వార్డు సభ్యుడు ప్రణీత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్ ఉపాధ్యాయులు చాంద్ ఖాన్ భాస్కర్ వెంకటరత్నం నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి అడ్లూరి పరామర్శ



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 6:** ధర్మపురి మండలం తుమ్మనాల గ్రామ మాజీ సర్పంచ్ శెకెల్ల సత్తమ్మ ఇటీవల మరణించగా బుధవారం తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గా సత్తమ్మ గ్రామానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, తో పాటు నాయకులు వేముల రాజు, ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్ చీపిరి శెట్టి రాజేష్, మాజీ సర్పంచ్ మల్లేష్,మాజీ ఎంపిటిసి ఆకుబత్తిని తిరుపతి, తదితరులు ఉన్నారు.

## సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వం



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 6 :** కాంగ్రెస్ ప్రభుత్వం సొంతింటి కలను సాకారం చేస్తుందని ఆరెపల్లి సర్పంచ్ గుగ్గిళ్ల మధుకర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంబాల మల్లేశంలు అన్నారు. బుధవారం ఆరేపల్లి గ్రామంలో ఆరెల్లి మమత కిష్టయ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా మంజూరైన ఇంటి గృహప్రవేశం బుధవారం జరుగగా, నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో నియోజకవర్గంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు మంజూరు అయ్యాయని, ఇండ్లు మంజూరైన వారు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాడి రవి, పంచాయతీ కార్యదర్శి మహేష్, కోడూరి మల్లేష్ యూత్ అధ్యక్షులు దుర్గం రాజన్న జిల్లపెల్లి రవి దుర్గం శంకర్ అన్నారపూ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట గ్రామ అభివృద్ధి పనులకు నిధులిప్పించండి

**-మాజీ ఎంఎల్యే కటుకం మృత్యుంజయంతో కలిసి డిప్యూటీ సీఎం మంత్రులకు విజ్ఞప్తి చేసిన సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సా గౌడ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట 06 :** గంభీరావుపేట మండల కేంద్రంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, గ్రామం అభివృద్ధి కొరకు వినతి పత్రము అందజేశారు, అందరూ భాగంగా గ్రామం పెద్దది కానీ అభివృద్ధి లో వెనుకబడి ఉంది. కావున తమరు మా గ్రామమునకు వచ్చిన సందర్భంగా ఈ అభివృద్ధి పనులకు మీపూర్తి సహకారమును అందించగలరని తెలిపారు. నాలుగు సంవత్సరముల నుండి నత్తనడకన సాగుతున్న గంభీరావుపేట వాగు బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయించగలరు.రోడ్డు వెడల్పు లైటింగ్ పెద్దమ్మ గుడి నుండి లింగన్నపేట వరకు నాలుగు వరుసల రోడ్డును సెంట్రల్ లైటింగ్‌తో సహా మంజూరు చేయించగలరు. అలాగే రోడ్డు విస్తరణ వల్ల నష్టపోయే వారికి తగిన సహాయం అందించ గలరు.స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరుతున్నాము .కేజీ టు పీజీ వరకు చదివే బాలికల మరియు బాలుర కోసం మోడల్ హాస్టల్ బిల్డింగ్స్ మంజూరు చేయగలరని మనవి.మార్కెట్ సెంటర్ ఎస్సీ బీసీ మైనారిటీ కాలనీలలో డ్రైనేజీ నిర్మాణం.చారిత్రక ప్రాధాన్యత కలిగిన రామాలయ అభివృద్ధి. పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు మరియు యువకులకు,మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించగలరు. మురికిగా మారుతున్న వెంకటాద్రి చెరువును మరియు విశాలంగా ఉన్న నవాబ్ చెరువును అభివృద్ధి పరిచి 'ట్యాంక్ బండ్'గా మార్చాలన వివిధ లింక్ రోడ్ల మంజూరు, కొత్త బస్ సర్వీసుల విస్తరణ మరియు బస్‌షెల్టర్ల నిర్మాణం చేపట్టాలి. ఈ పనుల నిమిత్తం విన్నవించగా సానుకూలంగా స్పందించినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ఆది శ్రీనివాస్ మరియు ఇతర నాయకులకు మా గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

# సింగరేణి కార్మికులను దగా చేసేందుకు గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల కుట్ర




**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 6 :** సింగరేణి కార్మికుల ఓట్లతో గెలుపొందిన గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ తోపాటు ప్రాతినిధ్య సంఘాలు కార్మికులను మరోసారి దగా చేయడానికి కుట్ర పన్నుతున్నాయని సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్, శ్రామిక శక్తి గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం . పోషమల్లు, టి యు సి ఐ రాష్ట్ర నాయకులు గోగర్ల శంకర్ బుధవారం ఆరోపించారు. సింగరేణిలో గెలిచినప్పటినుండి గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు సాధించింది ఏమీ లేదని విమర్శించారు. సింగరేణి ఎన్నికలు దగ్గర పడుతుండడంతో మరోసారి కార్మిక వర్గాన్ని దగా చేయాలని చూస్తున్నాయని ఆరోపించారు. గతంలో టీబీజీకేఎస్ కూడా కార్మికులను మోసం చేసిందన్నారు. సింగరేణిలో జరుగుతున్న పరిణామాలకు గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు కారణం కావా అని నిలదీశారు. కార్మిక సంఘాలకు తెలియకుండా జేబీసీసీఐలో ఒప్పందాలు కుదిరించుకున్నారా అని నిలదీశారు. కార్మిక సంఘాల మోసాలను కార్మిక వర్గం ఎప్పటికప్పుడు పసిగడుతుందని అన్నారు. ప్రస్తుతం సింగరేణిలో కొత్తగా వచ్చిన సి అండ్ ఎం డి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పిస్తామని, వారు అవుట్సోర్సింగ్ కార్మికులుగా ఉంటారని వేతనాలు కూడా అదే పద్ధతిలో చెల్లిస్తామని అనడం సిగ్గుచేటని అన్నారు. ఈ అంగీకారాన్ని వ్యతిరేకించాల్సిన జాతీయ కార్మిక సంఘాలు ఎందుకు మౌనం వహిస్తున్నాయో తెలపాలని కోరారు. కార్మికుల సమస్యలపై, కార్మికుల కుటుంబాలకు దక్కాల్సిన కారుణ్య నియామకాలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న సింగరేణి మేనేజ్మెంట్తో తొత్తుగా మారకుండా కార్మిక సంఘాలు కార్మిక వర్గం వైపు పోరాడాలని కోరారు. గత రెండేళ్లుగా కార్మిక సంఘాలు కార్మికుల హక్కుల కోసం ఏం చేశాయని నిలదీయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణిలో గోల్డెన్ షేక్ హ్యాండ్, వీఆర్ఎస్ పథకాల పేరుతో కార్మికులను భ్రమలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వన్ టైం సెటిల్మెంట్ అనే పద్ధతిని సింగరేణిలో అమలు చేయబోతున్నారన్నారు. వీటిని వ్యతిరేకించాల్సిన జాతీయ కార్మిక సంఘాలు నిమ్మకు నీరెత్తిన చందాన వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. జాతీయ కార్మిక సంఘాలు, గుర్తింపు సంఘం నాయకులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న సింగరేణిలో అమలు చేస్తున్న కొత్త పద్ధతులను తీవ్రంగా వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. దేశంలో జరుగుతున్న ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ లను అడ్డుకోవడంలో జాతీయ కార్మిక సంఘాలు ఇప్పటికే విఫలమయ్యాయని ఆరోపించారు. సింగరేణి బొగ్గు బ్లాక్ ల వేలం పాటలను వ్యతిరేకిస్తూ చిన్న సంఘాలు ఆందోళన కార్యక్రమం చేస్తుండగా సీ అండ్ ఎండి సింగరేణి భవన్ కు చేరుకున్న ఈ నాయకులు సింగరేణి భవిష్యత్తు, కొత్త పాత గనులు మూత లాంటి విషయాలతో స్టేటస్ రిపోర్టు చేతులు పెడితే బసవన్నల తలలూపారని ఆరోపించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక వర్గంపై చేస్తున్న దాడిని ఎదుర్కోవడానికి బలమైన కార్మికఉద్యమం అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా వస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను, వాటి విధానాలను ఏఐటీయూసీ తో పాటు జాతీయ కార్మిక సంఘాలు అడ్డుకోలేకపోయాయని విమర్శించారు. ఇప్పటికైనా సింగరేణిలో గెలుపొందిన కార్మిక సంఘాలు, జాతీయ కార్మిక సంఘాలు సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వంతో చర్చలు జరిపి మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకునేలా చూడాలని డిమాండ్ చేశారు.

# డోలి నరసమ్మ కుటుంబ సభ్యులు ఆదర్శం

**-ప్రజలు అపోహలు వీడి నేత్ర అవయవ దానానికి ముందుకు రావాలి**
**-జనహిత సేవాసమితి అధ్యక్షులు ఆడెపు సతీష్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 6 :** బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీకి చెందిన నేత్రదాత డోలి నరసమ్మ నేటి తరానికి ఆదర్శనీయమని జనహిత సేవాసమితి అధ్యక్షులు ఆడెపు సతీష్ అన్నారు. బుధవారం నరసమ్మ చిత్రపటానికి నివాళులర్పించి వారి కుమారులు డోలి దశరథ్,విజయ్ కుమార్,శేఖర్‌లతో పాటు కుటుంబ సభ్యులను అభినందించారు.కుమారులకు సదాశయ ఫౌండేషన్ తరపున అభినందన పత్రాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా జనహిత సేవాసమితి అధ్యక్షులు వాడెపు సతీష్ మాట్లాడారు. డోలి నరసమ్మ తాను మరణించిన నేత్రదానం ద్వారా ఇద్దరు అందులకు చూపులు అందించిందని కొనియాడారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న నరసమ్మ కుటుంబసభ్యులు స్ఫూర్తి దాయకంగా నిలిచి నరసమ్మ నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. వీరి స్ఫూర్తితో బెల్లంపల్లి ప్రజలు మరణించిన తర్వాత నేత్ర ,అవయవ, శరీర దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పోలు శ్రీనివాస్,జనత సేవాసమితి కార్య నిర్వాహక అధ్యక్షులు కాంపల్లి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఇప్ప రవి, ఉపాధ్యక్షులు కందుల రాజన్న, సహాయ కార్యదర్శి గుడిసెల శేఖర్, గౌరవ సలహాదారులు,కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్,గోపే స్వామిలు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘ హాల్ నిర్మాణానికి స్థలం ఇప్పించండి

**-సర్పంచ్ మెడిశెట్టి పద్మ బాలయ్యకు వినతి పత్రం సమర్పించిన సంక్షేమ సంఘం ప్రతినిధులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 06 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన తాము సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సమావేశాలు నిర్వహించుకోవడానికి ఒక హాల్ కావాలి అందులో బాత్రూమ్‌లు స్నానాల గదులు వేసవి కాలంలో చెట్ల క్రింద కూర్చోవడానికి ఉధ్యానవనం కావాలి.యోగ చేసుకోవడానికి స్థలం కావాలి కనీస సౌకర్యాలు కావాలి.అందుకోసం గ్రామ మధ్యలో ఖాళీ స్థలం ఉంటే ఖాళీ స్థలం ఇప్పించండి లేదా గ్రామ శివారులో బైపాస్ రోడ్‌లో అయినా శ్రీ ఆంజనేయస్వామి ఆలయం దిక్కు అయినా పోతురెడ్డి పల్లె వైపు అయినా ఇప్పించాలని సర్పంచ్కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొంపెల్లి నరసయ్య ఉప అధ్యక్షురాలు మామిండ్ల లక్ష్మి జనరల్ సెక్రెటరీ మునిగే చంద్రయ్య,అన్నయ్య రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాక్స్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న గుండారపు కృష్ణారెడ్డి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 06 :** ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా గుండారపు కృష్ణారెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గుండారపు కృష్ణారెడ్డిని రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావులు శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి షఫీ యుద్దీన్ సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి ఫ్యాక్స్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీ.బీ.ఎస్.ఈ.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు

**-ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులు చేయండి**
**-ప్రిన్సిపాల్ ఫాతిమా**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 06 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఏకలవ్య ఆదర్శ ఆవాస పాఠశాల ఎల్లారెడ్డిపేటలో సీ.బీ.ఎస్.ఈ. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఫాతిమా ఒక ప్రకటనలు కోరారు. ఖాళీల వివరాలు గ్రూపుల వారిగా ఎంపీసీ 14,బైపీసీ17,సిఇసి 8.మా పాఠశాల లో అందుబాటులో ఉన్నవి. విద్యార్థులకు పదవ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక జరుగుతుంది. దరఖాస్తు తేదీలు: 06-05-2026 నుండి 15-05-2026 వరకు ఆసక్తి గల విద్యార్థులు ఈ.ఎమ్.ఆర్.ఎస్ ఎల్లారెడ్డిపేట పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# సుందిల్లలో దేవాలయ భూమి సంరక్షణకు అడుగులు

**-ఆక్రమణకు గురైన భూమి స్వాధీనం**
**-హద్దులు నిర్ధారించిన అధికారులు**
**-అక్రమాలను,అవినీతిని సహించే ప్రసక్తే లేదు**
**-ఆలయ ఈ.ఓ రాజ్ కుమార్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 06 :** రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి చెందిన భూములను కాపాడేందుకు అధికారులు కీలక చర్యలు చేపట్టారు.ఇటీవల గ్రామ పరిసరాల్లో ఉన్న ఆలయ భూమిని పరిశీలించిన రెవెన్యూ అధికారులు, రామగిరి మండల తహసిల్దార్ ఆదేశాల మేరకు మండల సర్వేయర్ నాదెండ్ల రాధిక, దేవాలయ చైర్మెన్,పాలక వర్గ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో ఆక్రమణకు గురైన భూమిని స్వాధీన పరుచుకొని భూమికి స్పష్టమైన హద్దులు నిర్ధారించి హద్దులు వేశారు.ఈ సందర్భంగా ఆలయ ఈ ఓ రాజ్ కుమార్ మాట్లాడుతూ...దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా అధికారులు భూమి పరిమితులను ఖరారు చేసి,భవిష్యత్తులో ఎటువంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే దేవాలయంలో దేవుడు పేరు చెప్పి ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడిన సహించేది లేదని ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, దేవాలయ భూమి,శివాలయం భూములకు త్వరలో సర్వే నిర్వహించి భూములను కాపాడుతామని అన్నారు. దేవాలయ చైర్మెన్ కోర కొప్పుల సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ...ప్రజాప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంలో మంథని నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి శ్రీధర్‌బాబు నాయకత్వంలో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.గ్రామస్తులు ,ఆలయ కమిటీ సభ్యులు రేకుంట్ల రవి,రాజిరెడ్డి,ఈ చర్యలను స్వాగతిస్తూ, దేవాలయ ఆస్తులను రక్షించడంలో ఇది ముఖ్యమైన ముందడుగు అని అభిప్రాయపడ్డారు.స్థానిక రైతులు,గ్రామ పెద్దలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సహకారాన్ని అందించారు .చాలా కాలంగా ఆలయ భూములపై అనిశ్చితి నెలకొని ఉండగా,ఇప్పుడు హద్దులు నిర్ణయించడంతో సమస్యకు పరిష్కారం లభించినట్లు తెలిపారు. అధికారులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దేవాలయ భూముల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతు న్నామని, ఎక్కడైనా ఆక్రమణలు ఉన్నట్లు యితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. సుందిల్ల గ్రామంలో జరిగిన ఈ చర్యలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని స్థానికులు ఆకాంక్షించారు.

# రెండు ఆలయాలకు నిధులు మంజూరుకు ఆమోదం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 06 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయం అదేవిధంగా సిరిసిల్లలోని శ్రీ వెంకటేశ్వర ఆలయానికి బుధవారం టీటీడీ బోర్డు మీటింగ్‌లో టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు నిధులను మంజూరు చేయడానికి ఆమోదం తెలుపుతున్నట్లు స్పష్టంగా వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నర్సయ్య జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నారకులు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు నందికిషన్ గడ్డం జితేందర్ తెలంగాణ దేవదాయశాఖ మంత్రి కొండ సురేఖ ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిల ద్వారా టిటిడి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడును పలుసార్లు కలిసి ఎల్లారెడ్డిపేట శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణు గోపాలస్వామి ఆలయ నిర్మాణం, సిరిసిల్ల శ్రీవెంకటేశ్వర్ల స్వామి ఆలయ నిర్మాణం కోసం నిధుల మంజూరు కోసం విశ్వ ప్రయత్నాలు చేయగా బుధవారం టీటీడీ బోర్డు మీటింగ్ లో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు నిధులను మంజూరుకు ఆమోదం తెలిపారు.కాగా నిన్న ఎల్లారెడ్డిపేట నుండి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఆధ్వర్యంలో ఆలయ కమిటీ కేటీఆర్‌ను కలిసి మాట్లాడగా మంగళవారం.స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు ఆలయకమిటి మాజీ అధ్యక్షులు నంది కిషన్ గడ్డం జితేందర్,గంట వెంకటేష్‌గౌడ్ లు ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కతో మాట్లాడారు ఇవాళ బోర్డు మీటింగ్లో ఈ రెండు ఆలయాలను నిర్మించేందుకు ఆమోదం తెలుపుతున్నట్లు ప్రకటించిన సందర్భంగా ఎల్లారెడ్డిపేట ఆలయ కమిటీ, భక్తులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఐ హెచ్‌ఆర్‌సి బెల్లంపల్లి అధ్యక్షుడిగా రాజేందర్



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 6:** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫిడరేషన్ బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ కు చెందిన వేల్పుల రాజేందర్ బుధవారం నియామకమయ్యారు. ఫై హెచ్ ఆర్ సి జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ బి ఎల్ రాజు చేతులమీదుగా రాజేందర్ నియామక పత్రాన్ని అందుకున్నారు. నియోజకవర్గ ప్రజల హక్కుల కోసం పోరాడుతానని నూతనంగా ఐ హెచ్ ఆర్ సి బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా నియమితులైన వేల్పుల రాజేందర్ స్పష్టం చేశారు.

# ఆవులను వధించకండి.. చట్టాలను గౌరవించండి..

**-దేశ సమైక్యత, సమగ్రత కోసం నిషేధాజ్ఞలు ఉల్లంఘించకండి**
**-మజ్లీస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పిలుపు**


ప్రిన్సిపాల్ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్

**చురకలు ప్రతినిధి,కరీంనగర్, మే 06 :** దేశంలోని చట్టాలను గౌరవిస్తూ, దేశ సమైక్యత, సమగ్రత కోసం ఆవులను వధించకూడదని, ప్రభుత్వం నిషేధం విధించినపుడు, నిషేధాజ్ఞలు అమలులో ఉన్నప్పుడునిబంధనలు ఉల్లంఘించకూడదని మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రేకుర్తి మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ ప్రిన్సిపాల్ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ యావత్తు ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. బుధవారం ముఫ్తి ఘియాస్ మాట్లాడుతూ త్వరలో పవిత్ర బక్రీద్ మాసం రాబోవుతుందని, బక్రీద్ మాసంలో ఖుర్బానీ (బలి) ఇచ్చే జంతువుల్లో ఆవులను వధించకూడదని, ఇది చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి సున్నిత విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇస్లాం ధర్మం ప్రకారం మనం చేసే పనులు, కార్యక్రమాలతో సమాజంలో నివసించే ఇతర ధర్మం ప్రజల మనోభావాలకు ఇబ్బంది కలుగకుండా ఉండాలని, ఆవిధంగా జీవించాలని మహనీయ మహమ్మద్ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారని పేర్కొన్నారు. ఇస్లాం సంస్కృతి, సాంప్రదాయలకు పెట్టింది పేరని, ఇస్లాంకు విరుద్ధంగా ప్రవర్తించడానికి వీలు లేదన్నారు. బక్రీద్ లో పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని కోరారు. బక్రీద్ మాసం దృష్ట్యా గోవులను ఈనెల రోజుల పాటు వార సంతల్లో విక్రయించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, గో రక్షకుల ముసుగులో చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ లకు విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా గ్రామదేవతల ప్రతిష్టాపన



**చురకలు విలేఖరి వీణవంక మే 06 :** వీణవంక మండల పరిధిలోని చల్లూరు,గొల్లపల్లి గ్రామంలో శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి సమేత నాభిశిల(బొడ్రాయి), శ్రీపోచమ్మ తల్లి, నవగ్రహ, నాగదేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా బుధవారం వైభవంగా వేద పండితుల మంత్రోత్సవాల మంత్రోత్సవాల నడుమ విగ్రహాల ప్రతిష్టాపన వైభవంగా జరిగాయి.ఈ వేడుకకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గ్రామదేవతలను దర్శించుకున్నారు.గ్రామానికి చెందిన ఆడబిడ్డలు జలాభిషేకం చేశారు. అనంతరం గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.కార్యక్రమంలో సర్పంచ్ సంపత్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బాలకిషన్ రావు,పెద్ది మల్లారెడ్డి,పొదిల రమేష్,జక్కు నారాయణ,ఆది రెడ్డి,గడ్డం కుమార స్వామి,బొంగోని రాజయ్య,గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ అభ్యర్థులకు పుస్తకాల అందజేత



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల,మే 6 :** బెల్లంపల్లి పట్టణంలోని కాళోజీ శాఖ గ్రంథాలయంలో బుధవారం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ రేణుకుంట్ల ప్రవీణ్ కాంపిటేటివ్ పుస్తకాలను అందించారు.ఇటీవల ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా గ్రంథాలయాన్ని సందర్శించిన ఆయనకు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు పుస్తకాలు కావాలని కోరారు. నిరుద్యోగ అభ్యర్థులు సూచించిన విధంగా పుస్తకాలను తెప్పించి బెల్లంపల్లి శాఖ గ్రంధాలయానికి అందజేశారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి



**చురకలు ప్రతినిధి కరీంనగర్,మే 06 :** సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మార్క్ పెడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ హుస్నాబాద్ నియోజకవర్గ డిపిటెడ్ ఎమ్మెల్యే మున్నూరు కాపు ముద్దుబిడ్డ స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ గారి తనయుడు శ్రేయోభిలాషులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన శుభ సందర్భంగా వారికి బీసీ సంఘాల పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నాం.. ఇటు కుల సంఘాల పాత్ర బీసీ సంఘాల పాత్రలో చాలా కీలకంగా వ్యవహరించినారు. వీరి యొక్క సేవలను గుర్తించి ఈరోజు రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారికి బిసి సంఘాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.. దొగ్గలి శ్రీధర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి.

## బాధ్యతలు స్వీకరించిన సహకారసంఘ చైర్మన్‌లు



**చురకలు ప్రతినిధి, ఇబ్రహింపట్నం,మే 06 :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని సహకార సంఘలకు చైర్మన్‌లు భాధ్యతల ను బుధవారం స్వీకరించారు. యామపుర్ సహకార సంఘ చైర్మన్ గా అంకతి రాజన్న, ఇబ్రహింపట్నం సహకారసంఘం చైర్మన్ గా జాల్లాల పవన్ ,తిమ్మపుర్ సహకారసంఘం చైర్మన్ గా ఎనుగు భుమయ్య లు బాధ్యతలు చెప్పటారు.హైకోర్టు అదేశాల ప్రకారం చైర్మన్ లు బాధ్యత లను కోనగిస్తున్నారు. చైర్మన్ లను నాయకులు, సహకారసంఘ సిఇఓ లు శాలువ లతొ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# నామినేటెడ్ పదవుల్లో హుజురాబాద్‌కు ప్రాధాన్యం దక్కేనా?

(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)

కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పదవుల భర్తీకి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు దాటింది. అయినప్పటికీ ఇప్పటివరకు కొన్ని నామినేటెడ్ పదవులను మాత్రమే భర్తీ చేశారు. అయితే హుజురాబాద్ నియోజకవర్గానికి చెందిన సుదీర్ఘకాలంగా పార్టీ కోసం అంకిత భావంతో పనిచేస్తున్న నేతలు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నారు. నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వొడితల ప్రణవ్ కూడా



నామినేటెడ్ పదవుల రేసులో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే కేబినెట్ స్థాయి పదవి ఆయనకు ఇవ్వాల్సి ఉంది. గతంలో ఇక్కడి నుండి ఉప ఎన్నికల్లో పోటీ చేసిన బలుమూరు వెంకట్ కు ఎమ్మెల్సీ పదవి దక్కింది. నిజానికి ఆయన పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన నేత. ఇక్కడి నుండి పత్తి కృష్ణారెడ్డి కూడా నామినేటెడ్ పదవి ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. అలాగే కనుకుల గిద్ద గ్రామం నుండి.. జాలి కమలాకర్ రెడ్డి నామినేటెడ్ పదవి ఆశిస్తున్నారు. కమలాకర్ రెడ్డి మొదటి నుండి అంకితభావంతో పనిచేస్తున్నారు. ఆయన పూర్వ వరంగల్ జిల్లాలోనూ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్గా పనిచేస్తున్నారు. రాష్ట్రస్థాయి నేతలతోనూ ఆయనకు సంబంధాలు ఉన్నాయి. అయితే స్థానిక నియోజకవర్గం నుండి మరికొందరు కూడా నామినేటి పదవులు ఆశిస్తున్నారు. పార్టీ ఎవరికి పదవులు ఇస్తుంది అనే అంశంపై అందరి దృష్టి నెలకొంది.

# మత్స్యకారులపై చిన్నచూపా?

**-కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డ ముదిరాజ్ నేత కొలిపాక సమ్మయ్య**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 6 :** దశాబ్దాల కాలంగా చెరువులనే నమ్ముకొని చేపలు పట్టే వృతినే ఆధారం చేసుకుని బ్రతుకుతున్న ముదిరాజ్ సామాజిక వర్గాన్ని తరతరాలుగా ఎన్ని ప్రభుత్వాలు మారిన ఓటు బ్యాంకు గానే చూస్తున్నారని, కానీ వారి సంక్షేమాన్ని, అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ముదిరాజ్ మహాసభ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు.



బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ప్రవేశపెట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీకి రాంరాం పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేరువులన్ని గుఱ్ఱపుడెక్క లాంటి మొక్కలతో నిండితే పూడిక తీసి పునరుద్ధరణ చేయకపోవడం దారుణమన్నారు. తెలంగాణ లో మత్స్యకారులు ఆర్థికంగా వెనుకబడి పోయారని అత్యధిక చెరువులు డ్రైనేజీ నీరు కలసి కలుషితమవుతున్నాయని గుఱ్ఱపుడెక్క మొక్కలతో నిండిన చెరువుల్లో చేపలు ఎదగడం లేదని, వేసవిలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు నీరు వేడెక్కి ఊపిరాడక చేపలు మృతి చెందుతున్నాయని ఆయన సమ్మయ్య ఆవేదన వ్యక్తంచేశారు. ఇది ప్రజా ప్రభుత్వం అని చెప్పే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మత్స్య కారులకు ఆర్థిక చేయూత నిచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 2965 చెరువుల్లో 6 కోట్ల 38 లక్షల నాణ్యమైన ఉచిత చేపపిల్లలు వేయగా దాదాపు 5వేల టన్నుల చేపలను ఉత్పత్తి చేశామని దానికి కారణం ఆ రోజుల్లో ఎప్పుడు చెరువులు నిండుగా నీటితో ఉండటమేనని సమ్మయ్య గుర్తు చేశారు. ఈ సమావేశంలో హుజురాబాద్ ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షుడు గుడ్డేల్గుల సమ్మయ్య, మాజీ అధ్యక్షులు మౌటం రవీందర్, గోస్కుల రమేష్, శంకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఏ విజిసిలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 6 :** మంథని లో టాస్క్-ఏవీజీసీ & కృత్రిమ మేధస్సు కేంద్రం మరియు టాస్క్-సీట్రిఎల్ఎస్ ప్రతిభా కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ.గ్రామీణ యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు అందించాలనే లక్ష్యంతో మంథనిలో టాస్క్-ఏవీజీసీ & కృత్రిమ మేధస్సు కేంద్రం,టాస్క్-సీట్రిఎల్ఎస్ ప్రతిభా కేంద్రం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రాష్ట్రఐటీశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు కలిసి పాల్గొని కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు అనిమేషన్,దృశ్య




ప్రభావాలు,గేమింగ్, కామిక్స్, కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక రంగాల్లో శిక్షణ పొందితే యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు సిద్ధమవుతాయని తెలిపారు. గ్రామీణ విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకునే వేదికగా ఈ కేంద్రాలు నిలుస్తాయని పేర్కొన్నారు.తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ అండ్ సి డాటా సెంటర్ సెంటర్స్ లిమిటెడ్సం యుక్తంగా ఏర్పాటు చేసిన ఈ ప్రతిభా కేంద్రం ద్వారా పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణ అందుతుందని వివరించారు.డిజిటల్ ప్రపంచానికి గ్రామీణ యువతను దగ్గర చేయడమే ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఇప్పటి వరకు కృత్రిమ మేధస్సు వంటి కోర్సుల కోసం హైదరాబాద్, బెంగళూరు వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని,ఇప్పుడు అలాంటి అవసరం లేకుండా మంథనిలోనే ఈ అవకాశాలు అందుబాటులోకి రావడం ఆనందకరమని ఎంపీ గడ్డంవంశీకృష్ణ పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆలోచనతో ఈ కేంద్రాన్ని మంథనిలో ఏర్పాటు చేయడం ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు.యువత, విద్యార్థులు ఈ టాస్క్ కేంద్రాన్ని విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమానికి విద్యార్థులు,ఉపాధ్యాయులు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సాంకేతిక కేంద్రాల ఏర్పాటు మంథనికి మైలురాయిగా నిలిచింది.

## కొత్తపేటలో కరాటే (కుంగ్ ఫు )శిక్షణ కేంద్రం ప్రారంభం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్,మే 06 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేటలో జెఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి కొత్తపేట కరాటే (కుంగ్ ఫు) శిక్షణ కేంద్రంను బుధవారం ప్రారంభించారు. వేసవికాలం సెలవులను దృష్టి లో పెట్టుకొని 8సంవత్సరాలు పైబడిన బాల



బాలికలకు ఆత్మ రక్షణ కోసం ఈశిక్షణకార్యక్రమం చేపట్టినట్లు, దీనిని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిక్షణ ఈనెల 06 నుండి 15 వరకు నిర్వహించ నున్నట్లు తెలిపారు. సీనియర్ కరాటే మాస్టర్ రాజమల్లయ్య ఈ కారాటే శిక్షణ ఇవ్వనున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం ప్రజలు పాల్గొన్నారు.

## చెల్పూరు వద్ద రోడ్డు ప్రమాదం..ఒకరి మృతి

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 6 :** హుజురాబాద్ మండలం చెల్పూరు వద్ద హుజురాబాద్ జమ్మికుంట రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం



నుండి హుజురాబాద్ కు వెళ్తున్న టాటా సుమో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మొగుళ్లపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన కత్తి నరసయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## ఉత్తమ విద్యార్థులను అభినందించిన ఏసిపి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 6 :** చదువుకు పేదరికం అడ్డుకారాదని,విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. బుధవారం ఆమె కేసీ క్యాంపులోని ఏసీపీ కార్యాలయంలో మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు.వారికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదివినప్పటికీ అత్యున్నత మార్కులు సాధించడం గొప్ప విషయం అని ప్రశంసించారు.నేడు సమాజంలోని గొప్ప వ్యక్తులంతా ప్రముఖస్థానాల్లో ఉన్నవారు ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనని గుర్తు చేశారు.కార్యక్రమంలో పోలీసుసిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## టెక్నికల్,బ్యాంకింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

**-టాస్క్ ఆద్వర్యంలో ఈనెల 11వ తేదీన బ్యాచ్‌లు ప్రారంభం**

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 06 :** సిరిసిల్ల టాస్క్(తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్) రీజనల్ సెంటర్లో టెక్నికల్ కోర్సులు, బ్యాంకింగ్ నందు ఉచిత శిక్షణ అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.డిగ్రీ/బీటెక్ అభ్యర్థులకు ఈ నెల 8వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో



ఓరియెంటషన్‌కు హాజరు కావాలని సూచించారు.అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులకు 11వ తేదీ నుంచి బ్యాచ్ ప్రారంభం అవుతుందని తెలిపారు.టాస్క్ నందు శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మిగతా వివరాలకు 9573420718,7075522671 నంబర్లలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

## ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి అడ్లూరి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 06 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం పెద్దవాగు సమీపంలో నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ



నిర్మాణ పనులను బుధవారం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ కేరళ తాంత్రిఉన్నికృష్ణన్ నంబూద్రి గురుస్వామితో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనుల గురించి ఉన్నికృష్ణన్ నంబూద్రి తో మంత్రి చర్చించారు. త్వరగా పనులు పూర్తిచేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని అయ్యప్ప సేవాసమితి సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరు పేదల సొంతింటి కల సాకారం

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 6 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కల సాకారం చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 1వ వార్డుకు చెందిన సంబు రాయలింగు లక్ష్మి దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయి గృహ ప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పథకంలో భాగంగా రూ. 5లక్షల ఆర్థిక సాయం చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కల సాకారమవుతుందన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, కమిషనర్ కె.సత్యప్రణవ్, కౌన్సిలర్ చెట్టి గంగాధర్, కోరే గంగమల్లు, కచ్చు రాజమల్లు, దయాల కిష్టయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో నెరవేరిన సొంతింటి కల



**-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**చురకలు విలేకరి,కొడిమ్యాల,మే 6 :** కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇండ్ల పథకంతో నిరు పేదల సొంతింటి కల సాకారం అవుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లలబ్దిదారులు తాండ్రాల మధులత అంజి ఇంటి నిర్మాణం పూర్తవగా, బుధవారం చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం చేశామని, ఈ పథకం ద్వారా ఇళ్లు లేని పేద, మధ్యతరగతి కుటుంబానికి చెందిన వారు పక్కా ఇళ్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయలు దశల వారిగా మంజూరు చేయడం ద్వారా ఇల్లు నిర్మించుకునే కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థికసాయం చేస్తుందన్నారు. నాచుపల్లి గ్రామంలో యాభై ఇందిరమ్మ ఇళ్లు కేటాయించగా దాదాపు నలభై ఇళ్లు నిర్మాణం పూర్తిగా అవటానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగ రావు,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్,నాయకులు అనుమాండ్ల అజయ్ రెడ్డి,అంతడుపుల జలంధర్,చిర్ర చింటూ,రమణ రెడ్డి,గౌతమ్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి టాపర్లకు అవార్డులతో సన్మానం

**-కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి**

**చురకలు ప్రతినిధి కోరుట్ల, మే, 06 :** కోరుట్ల పట్టణంలో ఎస్ఎస్సి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం, ఉర్దూ మీడియం,తెలుగు మీడియం విద్యార్థిని విద్యార్థులను ఎన్ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్,మైనారిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ ఎం. చిరంజీవి మాట్లాడుతూ ఎస్ఎస్సి టాపర్లను అవార్డులతో సన్మానించడం గర్వ కారణమని తెలిపారు.విద్యార్థులు ఉన్నత చదువుల వైపు అడుగులు వేయాలని ఇంటర్మీడియట్లో చేరి మరింత కష్టపడి చదవాలని సూచించారు.టీనేజ్ వయస్సులో శారీరక మానసిక మార్పులు సహజమని ఈదశలో తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారికి సరైన మార్గదర్శనం చేయాలని సూచించారు.చిన్నప్పటి నుంచి కలిసి చదివిన స్నేహితులతో ఉన్న బంధం బలంగా ఉంటుందని అయితే ఇంటర్మీడియట్లో కొత్త స్నేహితులను ఎంచుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.మంచి స్నేహితులతో ఉండడం ద్వారా విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగగలరని చెడు అలవాట్లు ముఖ్యంగా స్మోకింగ్ డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు.సమాజంలో తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని విద్యార్థులకు సూచించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన దశ అని కష్టపడి చదివితేనే మంచి అవకా శాలు లభిస్తాయని ఎస్సై ఎం. చిరంజీవి వివరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రిపోర్టర్స్ అధ్యక్షుడు అన్వర్ సిద్దికి, మైనార్టీ రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ మేనేజర్

**చురకలు ప్రతినిధి,జగిత్యాల,మే 6 :** జగిత్యాల మున్సిపల్ మేనేజర్గా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ రషీద్ బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మున్సి పల్ మేనేజర్ రషీద్ ఎమ్మెల్యే.డా.సంజయ్ కుమార్కు మొక్కను అందించారు.



# 10న జరిగే ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. రాజేంద్రప్రసాద్**

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 06 :** మూడోసారి కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానిమోదీ తొలిసారి హైదరాబాద్ వస్తున్నారని,ఈ నేపథ్యంలో లక్షలాది మందితో ఈనెల 10న హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే సభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. రాజేంద్ర ప్రసాద్ పిలుపునిచ్చారు.బుధవారం రోజున బిజెపి మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈనెల 10న జరిగే ప్రధాని మోదీ సభ కోసం కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడానికి , జన సమీకరణ కోసం సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ సభను సక్సెస్ చేయాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా సభకు తరలిరావాలని కోరారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించాలనే జిల్లా పార్టీ లనే ఆలోచనతో ఉన్నదని, ఆ దిశలో నే తిమ్మాపూర్ మండలం నుండి అధిక సంఖ్యలో జన సమీకరణ చేయడానికి బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలన్నారు. సభకు స్వచ్ఛందంగా తరలివచ్చే వారి కోసం రవాణా, కనీస సౌకర్యాలను ఏర్పాటు చేశామని, వాటిని వినియోగించుకోవాలని కోరారు. ప్రధాని మోడీ సభ సక్సెస్ తో తెలంగాణలో రాజకీయ ముఖచిత్రం మారిపోతుందని, రాష్ట్రవ్యాప్తంగా బిజెపిగాలివీచే అవకాశం ఉందన్నారు. మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తేదీన హైదరాబాదులో జరిగే ప్రధాని మోడీ సభకు తిమ్మాపూర్ మండల బిజెపి శ్రేణులు వెళ్లడానికి సిద్ధం కావాలన్నారు.అలాగే 12వ తేదీన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయడానికి మండల బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలన్నారు.ఈ సమా వేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, కిసాన్మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాలమోహన్ జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,మావురపు సంపత్ ఓబిసి మోర్చా ఈసీ మెంబర్ ఎర్రోజు లక్ష్మణ్,బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్ మండల జనరల్ సెక్రెటరీ గొట్టె ముక్కుల తిరుపతిరెడ్డి,రాపు హనుమాన్ నగర్ ఉప సర్పంచ్ అందె శేఖర్,కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ బుర్ర శ్రీనివాస్ గౌడ్,మండల ఉపాధ్య క్షులు తమ్మన వేణి రాజు,శక్తి కేంద్రం ఇంచార్జ్ సంతోష్,సీనియర్ నాయకులు వేల్పుల ఓదెలు బూరుగు శ్రీనివాస్ రెడ్డి ,బూత్ అధ్యక్షులు జాడి రాజు మాడిశెట్టి నరేష్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,కామర వెంక టేష్,గొల్లపల్లి మల్లేశం,నరేష్,కర్లే వినయ్ ,కన్నంసాయి తదితరులు పాల్గొన్నారు.




# వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్గా జువ్వాడి నర్సింగరావు

**చురకలు ప్రతినిధి కోరుట్ల,మే, 06 :** తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్గా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు నియమితులయ్యారు.ఈ నియామకం స్థానిక రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. జువ్వాడి నర్సింగ్ రావు కోరుట్ల ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చడంలో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు ఈ పదవి ఇవ్వడం పార్టీ అంతర్గత వ్యూహంలో భాగంగా భావిస్తున్నారు.



# ఘనంగా ఈశ్వరమ్మ డే ఉత్సవాలు

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 6 :** శ్రీసత్యసాయి సేవా సమితి జగిత్యాల వారి ఆధ్వర్యంలో బుధవారం ఈశ్వరమ్మ దే వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు 150 మందికి చెప్పులు, పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, వంగల లక్ష్మీనారాయణ, గుండ రాజశేఖర్, జిల్లా సుధాకర్, తాటికొండ సూర్యనారాయణ, పూజారి నాగరాజు, పొన్నం సదాశివ్, మహిళా సభ్యులు బట్టు శ్రీలత, గుండ అర్చన, బట్టు పద్మ, జైశెట్టి విజయ, సామ రజిత, జిల్లా రవళి, పొన్నం విజయలక్ష్మి, ఏదులాపురం గోపిరాణి, తాటికొండ ఇందిర తదితరులు పాల్గొన్నారు.



# ఆటో దొంగతనం కేసులో ముగ్గురు అరెస్ట్, రిమాండ్కు తరలింపు

**-ఎస్ఐ కే. రాహుల్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 06 :** ఎల్లారెడ్డిపేటలోని శ్రీ సాయి ట్రేడర్స్ దగ్గరలో గల ఖాళీ స్థలంలో ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన దుబ్బ శ్రీనివాస్ అను అతను తన రెండు ట్రాలీ ఆటోలను పార్కింగ్ చేసి ఉండగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రా నికి చెందిన మంద ప్రశాంత్,తండ్రి నారాయణ (31)శివరాత్రి మహేందర్,( 33) మానుక బాలకిషన్ (28) అను ముగ్గురు పార్కింగ్ చేసిన రెండు ట్రాలీ ఆటోలలో ఒక ట్రాలీ ఆటోయొక్క అద్దం పగలగొట్టి ఆటోను దొంగతనంగా ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించగా అక్కడున్న వారిని చూసి పారిపోయినారని దరఖాస్తుపై ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి గారు కేసు నమోదు చేసినారు. గతంలో మంద ప్రశాంతపై అయిదు(05) కేసులలో నిందితుడిగా ఉండి జైలు కి కూడా వెళ్లి వచ్చినాడు. ఈరోజున అట్టి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి గౌరవ శ్రీయుత మెజిస్ట్రేట్ గారి ముందు హాజరు పరచగా వారికి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ రాహుల్ రెడ్డి తెలిపారు.